12న బ్రేక్ దర్శనాలు రద్దు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 12వ తేదీన మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 12న బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఈ కారణంగా 11న సోమవారం సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని టిటిడి కోరుతుంది.

రేపు స్వర్ణప్రాశన ఔషధం పంపిణీ

తిరుపతి సిటి : టీటీడీకి చెందిన ఎస్వీ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో సెప్టెంబరు 10న ఆదివారం ఎస్వీ బాలమందిరం విద్యార్థులకు స్వర్ణప్రాశన ఔషధం పంపిణీ చేయనున్నారు. బంగారంతోపాటు ఇతర వనమూలికలతో ఈ ఔషధాన్ని తయారుచేస్తారు. ఆరు నెలల నుండి 16 ఏళ్లలోపు పిల్లలు ఈ ఔషధాన్ని తీసుకోవచ్చు. దీనివల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి, మేథస్సు, జ్ఞాపకశక్తి, జీర్ణశక్తితో పాటు ఆయుష్షు పెరుగుతుందని ఆయుర్వేద వైద్యులు తెలిపారు. ఎస్వీ ఆయుర్వేద ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్ ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

రక్షించే కూటమా..? భక్షించే కూటమా..!

చంద్రబాబు, జగన్మోహన్‌రెడ్డి తేల్చుకోవాలి
శేషాచలంలో స్మగ్లింగ్ అరికడితే చిరుతలు రావు
సిపిఐ బస్సు యాత్ర ముగింపు సభలో వక్తలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఏపీలోని రాజకీయ పార్టీలు గోడమీద పిల్లుల్లా కాకుండా దేశాన్ని కాపాడే కూటమిలో ఉంటారా? భక్షించేవారికి మద్దతు ఇస్తారో తేల్చుకోవాలని సిపిఐ జాతీయ నాయకులు ఉద్ఘాటించారు. దేశ ప్రధాని నరేంద్రమోడి కార్పొరేట్ శక్తులకు తొత్తుగా వ్యవహరిస్తూ లక్షలాది కోట్ల రూపాయలను వారికి దోచిపెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఆగస్టు 17న విశాఖపట్నంలో సిపిఐ చేపట్టిన బస్సు జాత శుక్రవారం తిరుపతిలో ముగిసింది. ఈ సందర్భంగా తిరుపతి వేదిక సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు హరినాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడి పెద్ద అపద్దాల చిట్టా అని, ప్రజల్ని మోసం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. నరేంద్రమోడి కబంద హస్తాల నుంచి దేశాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ నరేంద్రమోడి దత్తపుత్రులు ఆధాని, అంబానీలు అని, అందుకే వారికి ప్రభుత్వరంగ సంస్థలన్ని కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. డిల్లీలో అడుగడుగున జీ20 సదస్సు బోర్డులేనని, వాటిలో కూడా బిజెపి గుర్తులు వేసి రాబోయే ఎన్నికలకు ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. శేషాచల అడవుల్లో చిరుతలు ఉన్నాయని, అవి ఎందుకు బయటకి వస్తున్నాయో ప్రజలకు వాస్తవాలు చెప్పాలన్నారు. ఎర్రచందనం స్మగ్లరు అడవిలోకి ప్రవేశించడంతో అవి జనవాసాల్లోకి వస్తున్నాయని, స్మగ్లింగ్‌ను ముందు కట్టడి చేయాలన్నారు. హాకర్లను కట్టడి చేస్తున్న మీరు స్మగ్లర్లను అడ్డుకోలేరా అని ప్రశ్నించారు. భక్తులకు కర్రలు ఇవ్వడానికంటే వెయ్యి మంది వైసిపి కార్యకర్తలను ఒక టీమ్‌గా ఏర్పాటు చేసి చంద్రగిరి పరిసరాల ప్రాంతాల నుంచి స్మగ్లర్లు శేషాచలంలోకి వెళ్లకుండా అడ్డుకునే చర్యలు తీసుకోవాలని సూచించారు. టిటిడి చైర్మన్‌గా నియమించబడ్డ భూమన కరుణాకరరెడ్డిపై ఇటీవల మతం వివాదం చేస్తున్నారని దీన్ని తాను ఖండిస్తున్నానని తెలిపారు. మొదటి నుంచి ఆయనే హిందువేనని, ఆయన చేసే పనులపై మాట్లాడాలి గాని, మతాలపై విమర్శలు సరైనవి కావన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు తీవ్ర పోరాటాల వల్ల వచ్చిందన్నారు. ఒక రూపాయి కూడా కరెంట్ చార్జి పెంచనని అధికారంలోకి వచ్చిన జగన్ ఇప్పటికే 7 సార్లు చార్జిలు పెంచాడన్నారు. ఇసుక దోపిడి చేస్తున్నారని, అస్తిపన్ను పెంచారని. ఆఖరికి చెత్తపై కూడా పన్ను వేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు అక్కినేని వనజమ్మ, రావుల వెంకయ్య, నాగేశ్వరరావు, సత్యనారాయణమూర్తి, వీరపాండేన్, ఓబులేసు, జిల్లా కార్యదర్శి మురళీ పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన 'స్టాన్‌ఫోర్డ్' వర్సిటీ బృందం

ప్రజాశక్తి-వరదయ్యపాలెం

స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ విభాగానికి చెందిన 20 మంది అధ్యాపకులు, విద్యార్థుల ప్రతినిధుల బందం శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. ప్రొఫెసర్ మైకెల్ కోచెండర్‌ఫర్, పీహెచ్‌డీ స్కాలర్ డైలాన్ మిచెల్ అస్మార్ నేతత్వంలో విచ్చేసిన బందానికి శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ చైర్మన్ సి.శ్రీనిరాజు వర్చువల్ మోడ్‌లో వీరితో మాట్లాడుతూ, 1980లలో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. "వర్క్, లివ్, లెర్న్, ప్లే" సూత్రం ఆధారంగా సుస్థిర అభివద్ధి లక్ష్యంగా పచ్చదనం, పరిశుభ్రత, పారిశ్రామిక అనుకూల వాతావరణంలో శ్రీసిటీ ప్రగతి సాగుతోందని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో మొట్టమొదటి కార్బన్-న్యూట్రల్ పారిశ్రామికవాడగా శ్రీసిటీ అవతరించాలన్నది తమ ఆకాంక్ష అన్నారు. ప్రపంచంలోని 28 దేశాలకు చెందిన 210 పరిశ్రమలు శ్రీసిటీలో ఏర్పాటైనట్లు తెలిపారు. అక్కడనుంచి క్రియా విశ్వ విద్యాలయాన్ని సందర్శించారు. క్రియా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిర్మలరావు అతిథులకు స్వాగతం పలికారు.



శ్రీవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

తిరుమల : శ్రీవారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్ సుందర్ దర్శించుకున్నారు. శుక్రవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన కుటుంబ సమేతంగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం గర్భాలయంలో స్వామివారిని దర్శించుకొని జస్టిస్ శ్యామ్ సుందర్ దంపతులు మొక్కులు చెల్లించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు..

ఆర్థిక అంశాలపై అవగాహన అవసరం

క్యాంపస్ : విద్యార్థులు సమకాలీన ఆర్థిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆర్థికశాస్త్ర విభాగాధిపతి పి.నీరజ అన్నారు. పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జీ20 అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. జీ20 సదస్సు ప్రాముఖ్యతను వివరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పి.మాధవి, ఎం.పద్మావతి ప్రసంగించారు. ఆర్థిక రంగంలో మహిళ సాధికారత, సమాన వేతనం, ఉన్నత పదవులను అధిరోహించడానికి ఎలా కషి చేయాలి అని వివరించారు. అన్ని రంగాలలో చురుగ్గా పాల్గొన్నప్పుడే ఆర్థిక అభివద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

జార్జిరెడ్డి స్ఫూర్తితో ఆలోచించాలి : పిడిఎస్‌యు

క్యాంపస్ : ప్రతి విద్యార్థీ జార్జిరెడ్డి ఉన్నత ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తి కలిగిన వారిగా ఆలోచించాలని, దేశ ప్రజలకు అండగా నిలవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి. ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎస్ వి యూనివర్సిటీ లోని ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో నేటి విద్యార్థులు - రేపటి సమస్యలు అనే అంశంపై సదస్సు జరిగింది. పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు ఈ. భూషణం అధ్యక్షత వహించారు. విద్యార్థి... రేపటి ఉద్యోగి.. ఆ తర్వాత పెన్షనర్ అనే మూడు దశల్లో ఏ దశలోనూ భద్రత లేకుండా పోయిందన్నారు. పితృభక్తి, మాతృభక్తి కన్నా దేశభక్తి వంద రెట్లు గొప్పదన్నారు. నేటి విద్యార్థులు జార్జిరెడ్డి వారసులుగా పనిచేయాలన్నారు. సెమినార్ ప్రారంభానికి ముందు జార్జిరెడ్డి స్వగ్రామమైన చల్లావారిపల్లి నుంచి ఎస్వీ యూనివర్సిటీ వరకూ బైక్‌ర్యాలీ నిర్వహించారు.

ఉద్యోగాల్లో ఎస్వీయూ కెమిస్ట్రీ విద్యార్థుల ప్రతిభ

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రసాయనశాస్త్ర విభాగంలో ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు 20 మంది హైదరాబాద్ కు చెందిన ప్రముఖమైన ఏ టి జి సి బయోటెక్నాలజీ కంపెనీలో ఎంపికయ్యారు. యస్వీయూలో ఆ కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూలో విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ ఆనందం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు. హైదరాబాద్ లోని ఈ సంస్థ పక్షాన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. బివి రెడ్డి విద్యార్థులను ప్రతిభ ఆధారంగా ఎంపిక చేశారు.

ఆచార్య ఎస్‌డిఎస్ మూర్తికి సన్మానం

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం బయో కెమిస్ట్రీ విభాగపు అధిపతి, సీనియర్ ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్డిఎస్ మూర్తి ఫెలో ఆఫ్ ఇండియన్ సొసైటీ ఆఫ్ అగ్రికల్చర్ బయో కెమిస్ట్రీ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎస్డిఎస్ మూర్తిని విభాగపు విద్యార్థులు, పరిశోధకులు ఘనంగా సన్మానించారు. జవహర్లాల్ విశ్వవిద్యాలయం, ఢిల్లీ నుండి పిహెచ్డి పట్టా పొందిన మూర్తి గత 35 సంవత్సరాల నుంచి బయో కెమిస్ట్రీ విభాగంలో ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్నారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి: ఎన్‌ఎస్‌ఎస్

క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ అడ్వైజరి మీటింగ్ శుక్రవారం జరిగినది. విశ్వవిద్యాలయం విసి భారతి, రిజిస్టార్ రజనీ, పూర్వపు కోఆర్డినేటర్ కాత్యాయని, డీన్లు సుజాతమ్మ, అనురాధ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విద్యావతి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, పదహారు యూనిట్ల ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు. ఎన్ ఎస్ ఎస్ స్టేట్ ఆఫీసర్ డా.అశోక్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత అభివద్ధితోపాటుగా సమాజాభివద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ఎన్ఎస్ఎస్ అద్భుతమైన వేదిక అని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు సమాజాభివద్ధిలో తమ వంతుగా నిస్వార్థ సేవలు అందించాలని సూచించారు.

నాయుడుపేటలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ తొలి సమావేశం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్ నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లా నందు మొదటి తిరుపతి డిస్ట్రిక్ట్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశము నాయుడుపేటలో జరిగింది. సమావేశం విజయవంతంగా నిర్వహించినట్లు తిరుపతి డిస్ట్రిక్ట్ ఛాంబర్ అధ్యక్షులుగా కె.వి చౌదరి తెలిపారు,. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తొలి సమావేశం నాయుడుపేటలో నిర్వహించడం ఎంతో శుభ పరిమాణం అని అన్నారు కార్యదర్శిగా రఘురామి రెడ్డి, కోశాధికారిగా కేవీ ప్రసాద్ జిల్లాలోని అన్ని పట్టణముల నుండి కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తిరుపతి ఛాంబర్ అధ్యక్షులు మోహన్ కుమార్ రాజు ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు.

బ్రహ్మోత్సవాల్లో స్వయంగా వస్తేనే దాతలకు గదులు

తిరుమల : శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆయా రోజుల్లో స్వయంగా వచ్చే కాటేజి దాతలకు మాత్రమే గదులు కేటాయించడం జరుగుతుంది. దాతల సిఫార్సుపై ఇతరులకు గదుల కేటాయింపు ఉండదు. తిరుమలలో సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబరు 15 నుండి 23వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. దాతలు వెబ్‌సైట్ ద్వారా గదులను రిజర్వు చేసుకోవాల్సి ఉంటుంది.

మహిళలకు సమాన హక్కులు కల్పించాలి : మేయర్

తిరుపతి టౌన్ : మహిళల సాధికారత, సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలోని కోటకొమ్మల వీధి లో మహిళా సమైక్య కమిటీ రిసోర్స్ సెంటర్లో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. మహిళలకు అన్ని స్థాయిలో మేలు చేస్తున్నాం కాబట్టే, రాష్ట్రంలో మహిళలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గీతా యాదవ్, తులసి యాదవ్, చింతా రమేష్, సంధ్య పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో జబ్బులకు చెక్

తిరుపతి టౌన్ : మందులు ద్వారా కాకుండా ఫిజియోథెరపీ ద్వారా జబ్బులను నయం చేయవచ్చని, తద్వారా శరీరానికి ఎలాంటి నష్టం జరగదని శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ బద్దెల సుకుమార్ తెలిపారు. శుక్రవారం రెడ్డి రెడ్డి కాలనీలోని శ్రీ సాయి సుధా మల్టీస్పెషల్టి హాస్పిటల్ లోని ఫిజియోథెరపీ నందు ప్రపంచ ఫిజియోథెరపీ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి సుమారు 50 మందికి పైగా ఉచిత ఫిజియోథెరపీ సేవ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఫిజియోథెరపీ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నిఖిలేష్, డాక్టర్ నవీన్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సునీత వర్మ పాల్గొన్నారు.

తిరుపతి సిటి : స్విమ్స్‌లో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. పద్మావతి ఆడిటోరియంలో ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టిటిడి జెఇఒ సదా భార్గవి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆవి కుమార్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, బయోప్రత్యేకాధికారి డాక్టరు ఎం. జయచంద్రారెడ్డి, ఇన్చార్జ్ రిజిస్ట్రార్ డాక్టరు వనజాక్షమ్మ, కాలేజి ఆఫ్ ఫిజియోథెరఫి ప్రిన్సిపల్ డాక్టరు కె.మాధవి పాల్గొన్నారు.

వైద్యసేవల్లో తిరుపతి ఈఎస్ఐ స్టేట్‌ఫస్ట్

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఈఎస్ఐ వైద్యసేవలో రాష్ట్రంలో తిరుపతి కార్మిక రాజ్య బీమా ఆసుపత్రి ప్రధమ స్థానంలో ఉందని ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. స్థానిక ఈఎస్ఐ హాస్పిటల్‌లో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో విశాఖ, రాజమండ్రి, తిరుపతిలో ఈఎస్ఐ జిల్లా వైద్యశాలలు ఉన్నాయి..వీటిలో తిరుపతి ఈఎస్ఐ ఆస్పత్రిలో వైద్య సేవలు అందిస్తోంది, ప్రత్యేకించి ఫిజియోథెరపీ విభాగం బాగుందన్నారు. అంకితభావంతో సేవలు అందిస్తున్న డాక్టరు నోయెల్ వినోద్‌ను ప్రశంసించారు. ఈఎస్ఐ పరిధిని చిత్తూరు ఉమ్మడి జిల్లాతో పాటు అనంతపురం, కడప, అన్నమయ్య, నెల్లూరు జిల్లాల నుంచి రోగులు ఇక్కడికి వస్తున్నారని అన్నారు. తిరుపతి ఈఎస్ఐ పరిధిలో పది లక్షల మంది కార్డుదారులు, వారి కుటుంబ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. ఫిజియోథెరపీకి రోగుల సంఖ్య ఘననీయంగా పెరిగిందని, అధనపు ఫిజియోథెరపీని నియమించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు.

యూత్ ఫెస్ట్ 5కే రెడ్ రన్ మారథాన్

తిరుపతి సిటి : హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల యువతలో అవగాహన పెంపొందించేందుకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో యూత్ ఫెస్ట్ 5 కే రెడ్ రన్ మారథాన్ 2023ను శుక్రవారం నిర్వహించారు. స్థానిక భారతీయ విద్యభవన్ స్కూల్ ప్లేగ్రౌండ్, అలిపిరి దగ్గర నుంచి ఎస్వీ అరవింద్ ఐ కేర్ హాస్పిటల్ వరకు, అక్కడ నుంచి యూటర్న్ తీసుకుని తిరిగి అలిపిరి సర్కిల్ దగ్గరకు తిరుపతి జిల్లా లోని వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులతో పరుగు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిఎంహెచ్ఒ డాక్టరు యు.శ్రీహరి, డాక్టరు అరుణ సులోచన దేవి జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా నిర్వహించే పోటీల్లో యువత పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

స్విమ్స్ డాక్టరు విజయలక్ష్మికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) రేడియాలజీ విభాగాధిపతి డాక్టరు బి. విజయలక్ష్మి దేవికి ఇండియన్ రేడియాలజికల్, ఇమెజింగ్ అసోసియేషన్ (ఐఆర్ఐఏ) జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తో సత్కరించారు. న్యూ ఢీల్లిలో ఈ నెల 5న జరిగిన గురుపూజోత్సవంలో ఈ మేరకు స్విమ్స్‌కు చెందిన డాక్టరు విజయలక్ష్మీకి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఆ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు ఉమేస్ కృష్ణమూర్తి చేతుల మీదుగా అందజేశారు.

చెంగాలమ్మ ఆలయంలో శ్రావణ మాస పూజలు

సూళ్లూరుపేట : శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు నిజ శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి వరలక్ష్మీ వ్రతం పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రా రెడ్డి సమక్షంలో కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ఉభయకర్తలుగా చిట్టేటి పెరుమాళ్లు, గోవిందమ్మ, కర్లపూడి సురేష్, కల్పన, భాస్కరాచారి, శాంతమ్మ, దరిశి శ్రీనివాసులు, అనురాధ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు ముప్పాళ చంద్రశేఖర్ రెడ్డి, మన్నెముద్దు పద్మజ, కర్లపూడి సురేష్ బాబు పాల్గొన్నారు.

మురుగుకాల్వ నిర్మాణానికి భూమి పూజ

తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని మంగళం పంచాయతీలో తుడా నిధులతో 295 మీటర్లు, 9.5 లక్షల రూపాయలతో నిర్మించి తలపెట్టిన సిసి డ్రైన్ నిర్మాణానికి మంగళం పంచాయతీ సర్పంచ్ గంగారపు వరలక్ష్మిరాంబాబు, అధ్యక్షులు చిలమంద హరికృష్ణ శుక్రవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సహకారంతో మంగళం పంచాయతీని అభివద్ధి పథంలో నడుస్తోందని హరికష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి బైరెడ్డి రమేష్, జయప్రకాష్ (జెపి), వైసిపి నాయకులు దయాకర్, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బోధనకు ప్రయోగాలను జోడించాలి : ఎస్‌ఆర్‌ఎన్ రెడ్డి

తిరుపతి(మంగళం): విద్యార్థులకు బోధనతో పాటు ప్రయోగాలను ఎప్పుడైతే జోడించి చెప్పగలుగుతామో అప్పుడే సాంకేతిక అంశాలను సవివరంగా నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని జేఎన్టీయూఏ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ఆర్ఎన్ రెడ్డి సూచించారు. శుక్రవారంశ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో ఇసీఈ విభాగ ఆధ్వర్యంలో' సదస్సును నిర్వహించారు.

పెండింగ్ క్లైమ్‌లు తక్షణం చెల్లించాలి : సిఐటియు

తిరుపతి టౌన్ : భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైమ్‌లను చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చంద్రగిరి ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు వినతిపత్రం సమర్పించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీనివాసులు మాట్లాడుతూ సిఐటియు పోరాట ఫలితంగా సంక్షేమ బోర్డును 1996లో ఏర్పాటు చేశారన్నారు. అయితే ఈ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, 1200 కోట్ల నిధులను తన ఖజానాకు మళ్లించుకుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, నాయకులు చిన్నా, బుజ్జి, మునిరాజా పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన

సూళ్లూరుపేట : లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరుపేట షార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థినులకు ఆరోగ్యం, పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ మాధురి పాల్గొని ముందుగా బాలికలు ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎలాంటి పరిశుభ్రత పాటించాలో తెలియజేశారు. అనంతరం విద్యార్థినుల సందేహాలను నివృత్తి చేశారు. జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్ మాస్టర్ కె.శేఖర్ సహకారంతో లయన్స్ క్లబ్ అఫ్ సూళ్లూరుపేట షార్ అధ్యక్షులు కె.ఆదిశేషా రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస జెట్టి, కోశాధికారి అప్పారావు సారధ్యంలో ఈ క్యాంపు జరిగింది. క్యాంపు ఛైర్మన్‌గా అరుణకుమారి వ్యవహరించారు. డాక్టర్ మాధురిని ఘనంగాసత్కరించారు.

శ్రీనివాస మంగాపురంలో వరుణయాగం

చంద్రగిరి : శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీశ్రీనివాస అష్టోత్తర శత కుండాత్మక మహాశాంతి వరుణయాగంలో భాగంగా శుక్రవారం ఉదయం ఆచార్య రుత్విక్ వరుణం జరిగింది. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి పాల్గొని అర్చకులకు పసుపు వస్త్రాలను బహూకరించారు. అనంతరం కరుణాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య ఆశిస్సులతో దేశంలోనూ, రాష్ట్రంలోనూ సమృద్ధిగా వర్షాలు కురవాలని యాగం చేసినట్లు తెలిపారు. 11వ తేదీ వరకు యాగం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తిరుపతి నడక దారిన వెళ్లే భక్తులకు కర్రలు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభినట్టే, త్వరలో చంద్రగిరి సమీపంలోని శ్రీవారి మెట్టు మార్గంలో భక్తులకు చేతి కర్రలు ఇవ్వడం జరుగుతుందని భూమన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెఇఒ వీరబ్రహ్మం, వరలక్ష్మి పాల్గొన్నారు.

33ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి, 33ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ చెంచుబాబు అధ్వర్యంలో రిజర్వు పోలీసు ఇనస్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన రెండు టీమ్ లు గురువారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టాయని, ఆర్ఎస్ఐ లింగాధర్ బందం తిరుమలకు చేరి అక్కడి నుండి దిగువ ఘాట్ రోడ్డులో తిరుపతి వైపు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేస్తుండగా, శుక్రవారం ఉదయం టీఎన్ పాళ్యం సెక్షన్ వద్ద అలిపిరి ఫారెస్టు బీట్ పరిధిలో ఒక వాహనంలోకి దుంగలు ఎక్కిస్తుండగా వారిని చుట్టుముట్టి అన్నమయ్య జిల్లా కెవీ మండలానికి చెందిన ఎస్.ఫయాజ్ (23)ను అదుపులోకి తీసుకున్నామన్నారు. మిగిలిన వారు చీకట్లో తప్పించుకున్నారు. అక్కడ ఇండిగో మాంజా కారు, 33ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నామని టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. మరో సంఘటనలో ఆర్ఎస్ఐలు వినోద్ కుమార్, కె.సురేష్ బాబు రంగంపేట చేరి, అక్కడ నుంచి మంగళంపేట వైపు తనిఖీలు చేసుకుని వెళుతుండగా, శుక్రవారం ఉదయం పనబాకం రేంజి, చంద్రగిరి సెక్షన్ భీమవరం ఫారెస్టు బీటు పరిధిలో కాలిబాట వద్దకు చేరుకోగా, అక్కడ మహీంద్ర స్కార్పియో నిలబడి ఉంది. కారులోని వ్యక్తులను విచారించగా, పొంతన లేని సమాధానాలు చెప్పారు. దీంతో అనుమానం వచ్చి కారులో తనిఖీ చేయగా అందులో రెండు పిడిలేని గొడ్డళ్ల కనిపించాయన్నారు. కారులోని వారిని తమిళనాడు తిరుపత్తూరు జిల్లా అంబూరు తాలూకాకు చెందిన రామరాజ్ నటరాజన్ (35), వానియంబాడి తాలూకాకు చెందిన మోహన్ వేల్ (24)లుగా గుర్తించి అరెస్టు చేశామన్నారు. విచారణలో వారు ఎర్రచందనం దుంగల కోసం వచ్చినట్లు అంగీకరించారని తెలిపారు. ఈ రెండు కేసులను టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో నమోదు చేసి ఎస్ఐలు మోహన్ నాయక్, రఫీలు విచారిస్తున్నారన్నారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందిని కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ అభినందించారు.

బోధనలో నూతన ఒరవడి...

- డిజిటల్, స్మార్ట్ బోధనకు ప్రభుత్వం శ్రీకారం
- సులువుగా అర్థమయ్యేలా బోధన
- నియోజకవర్గానికి 176 ఐఎఫ్‌సీ, 51 స్మార్ట్ టీవీలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందడుగు వేస్తోంది. నాడు – నేడు కింద కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేస్తోంది. ప్రతి విద్యార్థికీ పాఠాలు సులభంగా అర్థం అయ్యేందుకు ఏయే వనరులు అవసరమో వాటన్నిటిని సమకూరుస్తుంది. విద్యార్థులకు నాణ్యమైన చదువుతోపాటు బోధనలో ఆధునిక టెక్నాలజీని అందుబాటులోకి తెస్తోంది. విద్యార్థులకు పాఠాలు బోధించేందకు టీచర్లు ఇప్పటి వరకు తరగతి గదుల్లో బ్లాక్ బోర్డు వాడేవారు. అయితే ఇప్పుడు వాటి స్థానంలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్ సీ) లను అందుబాటులోకి తెచ్చింది.

నియోజకవర్గంలో...

నియోజకవర్గంలోని గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో దాదాపు 176 ఐఎఫ్ సీలు,51 స్మార్ట్ టీవీ లను సమకూర్చింది. ఫస్ట్ ఫేస్ కింద గూడూరుకు 50 ఐఎఫ్ సీలు ,17 స్మార్ట్ టీవీలు, చిలకూరు కి 32 ఐఎఫ్ సీ,14 స్మార్ట్ టీవీలు, కోటకి 59 ఐఎఫ్ లు7 స్మార్ట్ టీవీలు, చిట్టమూరు కు 22 ఐఎఫ్ సీ లు, పది స్మార్ట్ టీవీలు, వాకాడుకు 13 ఐఎఫ్ సీ లు, 3 స్మార్ట్ టీవీలను అందించారు. వీటిని ఏర్పాటు చేసిన పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం ఐఎఫ్ సీ లు, స్మార్ట్ టీవీలను ఆయా పాఠశాలల్లో సాంకేతిక నిపుణులతో అమర్చారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులను ఏ విధంగా వినియోగించాలనే విషయమై ఇదివరకే ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ శిక్షణలో రెండు రోజులపాటు అవగాహన కల్పించారు. ఇదివరకు టీచర్లు కొత్త విషయాలను విద్యార్థులకు చెప్పాలంటే సెల్ ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకునేవారు. కొత్త విధానం అందుబాటులోకి రావడంతో ఒక క్లిక్ తోనే విద్యార్థులకు అన్ని విషయాలను చూపించొచ్చు. ఈ విధానం వల్ల విద్యార్థులకు కొత్త అంశాలు సులభంగా అర్థం అవుతాయి.

సమయం ఆదా....

ప్రతి సబ్జెక్టుకు కేవలం 45 నిమిషాలు మాత్రమే సమయం ఉంటుంది. లెక్కలు, సెన్స్ పాఠ్యాంశాల బోధన సమయంలో ఉపాధ్యాయుడు బ్లాక్ బోర్డుపై చాక్ పీస్ తో బొమ్మలు వేసి విద్యార్థులకు వివరిస్తున్నారు. బొమ్మ గీయడానికి దాదాపు 20 నిమిషాల సమయం వృథా అవుతుంది. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. క్లిక్ చేసిన వెంటనే వివిధ రంగుల్లో బొమ్మలు ప్రత్యక్షమై సులభతరం అవుతుంది. అంతేకాకుండా విద్యార్థులకు సందేహాలు ఉంటే వెంటనే వాటిని బోర్డుపై ప్రదర్శించి నివృత్తి చేయవచ్చు. విద్యార్థులకు కష్టతరమైన పాఠ్యాంశాలై దృశ్య విధానం ద్వారా ఎక్కువకాలం గుర్తుండే అవకాశం ఉంది. మ్యాపులు, చిత్రాల ద్వారా చూపించే కొన్ని అంశాలను నేరుగా ఫొటోతో సహ చూపించడానికి వీలు ఉంటుంది.

విద్యా రంగానికి పెద్దపీట

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ విద్యారంగానికి పెద్దపీట వేశారు. ఇందులో భాగంగా కోట్లాది రూపాయలతో

నాడు – నేడు కింద పాఠశాలలను ఆధునీకరించారు. డిజిటల్ విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ప్రభుత్వం బైజూస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. విద్యార్థులకు జగనన్న గోరుముద్ద ద్వారా నాణ్యమైన పోషకాహారం అందిస్తున్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలి.

- వెలగపల్లి వరప్రసాద్ రావు, ఎమ్మెల్యే గూడూరు.

బోధన సులభతరం

ఐఎఫ్ సీ విధానంలో బోధన వల్ల పాఠ్యాంశాలు సులభంగా అర్థమై విద్యార్థుల మదిలో నిలిచిపోతాయి. ముఖ్యంగా ఉపాధ్యాయులకు వారికి కేటాయించిన సమయంలో విద్య బోధన పూర్తి చేయొచ్చు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం పెంపొందించడానికి దోహదపడతాయి.

- సనత్ కుమార్, ఎంఈఓ గూడూరు ఇన్‌చార్జ్.

రీ సర్వే తో భూ సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో త్వరలో చేపట్టనున్న భూముల రీ సర్వే తో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఇందుకోసం భూములకు సంబంధించిన రికార్డులను పక్కాగా సిద్ధం చేసినట్లు డిప్యూటీ తహశీల్దారు చంద్రబాబు నాయుడు తెలిపారు. శుక్రవారం మండలంలోని కంచన పుత్తూరు గ్రామంలో సర్పంచ్ స్వప్న అధ్యక్షతన భూముల రీసర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంలో భూముల రీ సర్వే రైతులకు ఓ వరమని రైతులందరూ భూముల రి సర్వేకు సహకరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 100 సంవత్సరాల తర్వాత గ్రామీణ పట్టణ ప్రాంతాలలో వ్యవసాయ, గ్రామకంఠం, స్థిరాస్తుల సర్వే చేస్తామన్నారు. భూముల రిసర్వే లో ఆన్ రిజిస్టర్, వంశపారపర్యం భూములను గుర్తించి రికార్డులలో నమోదు చేసి శాశ్వత చట్టబద్ధత కల్పిస్తామని పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. సాగులో ఉన్న వారి పేరుపై భూమికి పాస్ పుస్తకాలు వస్తాయని ఆన్ లైన్ లో వారి పేరు నమోదు అవుతుందన్నారు. భూమి కొలతలు పక్కాగా ఉంటాయని హద్దురాలను ఏర్పాటు చేస్తారని తెలిపారు. కంచన పుత్తూరు గ్రామ రెవెన్యూ లో 2200 ఎకరాల భూమి ఉందని త్వరలోనే భూముల సర్వే ప్రారంభమవుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గురవయ్య, వైసీపీ నాయకులు రవి రెడ్డి, జయ చంద్రారెడ్డి, వీఆర్‌వో వెంకటేశ్వర్లు, సర్వేయర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక కోర్టు ఆవరణలో శనివారం 10.30 గంటలకు నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా అధికారి రాఘవేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ లోక్ అదాలతో మూడు బెంచులు ఉంటాయని సీనియర్ సివిల్ జడ్జిరాఘవేంద్ర, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జానకి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గోపాలకృష్ణ వ్యవహరిస్తారన్నారు. లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, వివాహ సంబంధాలు సంబంధించిన కేసులు రాజీకి లోబడిన క్రిమినల్ కేసులు, రాజీ చేసుకోవచ్చన్నారు. లోక్ అదాలత్‌లో దళితులు, కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మినీ జాబ్ మేళాలో 67 మంది ఎంపిక

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గూడూరు పట్టణం లోని గవర్నమెంట్ ఐటిఐ కళాశాలలో మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా లో 146 మంది పాల్గొనగా 67 మంది ప్రముఖ కంపెనీ లకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా కు మంచి స్పందన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా సిబ్బంది , సేవ్ ది చిల్డ్రన్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

నైనారు గోపాలకృష్ణ మృతికి బొల్లినేని సంతాపం

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని మద్దిలేడు గ్రామంలో ఉంటున్న గోపాలకృష్ణయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు, జె.కె స్టిల్స్ అధినేత బొల్లినేని జగన్నాథం నాయుడు గోపాలకృష్ణయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కామేష్ యాదవ్, బొల్లినేని జగన్నాథం నాయుడు అనుచరులు పాల్గొన్నారు.

అభద్రతాభావంతో ఆనం

ఏపీ కమ్యూనిటీ డెవలప్‌మెంటు
బోర్డ్ చైర్మన్ రాం కుమార్ రెడ్డి

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : ఆనం రామనారాయణరెడ్డి అభద్రత భావంతో ఉన్నారని ఇటీవల సంఘంలో ఓటర్ల జాబితాపై సొసైటీ కార్యాలయంలో మాట్లాడడం ప్రజలందరికీ అర్థం ఏమిటో అయిందని ఏపీ కమ్యూనిటీ డెవలప్‌మెంటు బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు. వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా క్షేమాన్ని మరిచి 2024 లో ఎక్కడ పోటీ చేయాలో తెలియని సందిగ్ధంలో ఆయనకు సంబంధం లేని నియోజకవర్గంలో ఓటరు జాబితా పై మాట్లాడటం సరికాదన్నారు.

ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలి

నర్సింగ్ విద్యార్థుల సెమినార్‌లో
కేకేసి చైర్మన్ కె కుప్పయ్య శెట్టి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నర్సింగ్ విద్యార్థులు విద్యను పూర్తి చేసుకున్న తరువాత ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని కేకేసి కళాశాల చైర్మన్ కే కుప్పయ్య శెట్టి పేర్కొన్నారు. మండలంలోని స్థానిక కేకేసి నర్సింగ్ కళాశాలలో. ల్యాంప్ లైటింగ్ సెమినార్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కె కుప్పయ్య శెట్టి వైస్ చైర్మన్ కె నరసింహారావు, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో విద్యను పూర్తిచేసుకుని ప్రజలకు అంకితభావంతో అనేక సేవలు అందించాలన్నారు. డాక్టర్లకు తరువాత సేవలు అందించే వారు నర్సులే అని, వారి లేకుంటే వైద్యసేవలు అందలేవన్నారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ ఝాన్సీ రాణి, హోమియోపతి కళాశాల ప్రిన్సిపాల్ శరవణ, ఆయుర్వేదిక్ ప్రిన్సిపాల్ ముని లోకేష్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

'ఉజ్వల భవిష్యత్ టీడీపీ తోనే..'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు టీడీపీ తోనే సాధ్యమని ఆ పార్టీ నాయకులు అన్నారు. పట్టణంలోని 34వ వార్డులో 'బాబు ష్యూరిటీ –భవిష్యత్తు గ్యారెంటీ' నిశుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి పాలనా లోపాలను వారు ఎండగట్టారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే మేలును వివరించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రకాష్ నాయుడు, కంఠా రమేష్ పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-తొట్టంబేడు: పౌష్టిక ఆహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి తెలిపారు. మండలంలోని రామచంద్రపురం, శివనాథపురం, శేషమ నాయుడు కండ్రిగ , ఈదులగుంట అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పౌష్టికాహార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా వినియోగించాలని కోరారు. పౌష్టికాహారం సక్రమంగా తీసుకోవడం ద్వారా రక్త హీనతను, శిశు మరణాలు అరికట్టవచ్చున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సురేఖ , శైలా కుమారి , ముని లక్ష్మి , అర్చన పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి -దొరవారిసత్రం: మనం, మన కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా ఉండాలంటే మన పరిసరాలు పరిశుభ్రంగా వుండాలని సూళ్లూరుపేట సబ్ యూనిట్ ఉప మలేరియా అధికారి రమేష్ బాబు గ్రామస్తులకు సూచించారు. ఆయన శుక్రవారం ఫ్రైడే– డ్రై డే కార్యక్రమంలో భాగంగా దొరవారి సత్రం మండలంలోని గొల్లపాలెంలో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్త రత్నయ్య, ఆశా కార్యకర్త స్వాతిలతో కలిసి గృహ సందర్శన చేపట్టారు. గృహాల్లో నీటి నిల్వలు, మురికి నీటి కుంటలు , వృథాగా పడేవేసిన పాత టైర్లలో దోమల లార్వాలు పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ యజమానులకు దోమలతో సంభవిస్తున్న పలు రకాల జ్వరాలు మనకు వ్యాపించకుండా మన పరిసరాల్లోని నీటి నిల్వలలో దోమల లార్వాలు ఉత్పత్తి చెందకుండా, ప్రాథమిక స్థాయిలోనే వాటిని అరికట్టాలని, వారంలో ఒక రోజైనా నీటి పాత్రలోనే నిల్వ ఉన్న నీటిని పారబోసి, పాత్రను ఎండబెట్టి నీటిని నింపు వాడుకోవాలని సూచించారు. ప్రధానంగా దోమల లార్వాలు పాత టైర్లు, వాడి పారేసిన కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ ఖాళీ డబ్బాలు, ఇంటి పరిసరాల్లో లేకుండా ముందు జాగ్రత్తగా వహించాలని వివరించారు. చలి జ్వరంతో కూడిన లక్షణాలు కనిపిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స పొందాలన్నారు. దినం ఏ కొల్లు, నెల బల్లి, కొత్తపల్లి, వేణుంబాకం, పూల తోట, పోలిరెడ్డి పాలెం, ఉచ్చూరు, తనియాలి, సచివాలయాల పరిధిలో ఫ్రైడే డ్రైడే సందర్భంగా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు లార్వా సర్వే చేపట్టారు.

రాయితీపై ఎరువులు పంపిణీ చేయాలి

మండల వ్యవసాయ సలహా సంఘం
సమావేశంలో రైతుల వినతి

ప్రజాశక్తి -సత్యవేడు: ప్రస్తుతం సీజన్ దృష్టిలో ఉంచుకొని వరిపంటకు అవసరమైన జిప్సం, జింక్ సల్ఫేట్ ఏరువులను రాయితీ ధరలపై పంపిణీ చేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు మండల రైతులు పలువురు కోరారు. శుక్రవారం స్థానిక ఆత్మ భవన కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన వ్యవసాయ ఏవో మురళి పర్యవేక్షణలో వ్యవసాయ సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలు విన్నవించు కున్నారు. టార్పాలిన్ పట్టలు సబ్సిడీపై అందించాలన్నారు. గత రెండు ఏళ్లుగా కోరుతున్నా ఇంతవరకు పట్టలు పంపిణీ చేయలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహించాలని వెటర్నరీ వైద్యులను కోరారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో పశువులకు వ్యాధుల సంక్రమిస్తున్నాయన్నారు. మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ఇందులో

భాగంగానే వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతు భరోసా పథకం అమలు చేస్తోందన్నారు. ప్రత్యేకంగా వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చాలని ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ సమావేశంలో ఇరుగుళం వెటర్నరీ వైద్యులు దయాకర్, ఏఎస్ఓ రాఘవరెడ్డి, సచివాలయ వ్యవసాయ అసిస్టెంట్లు స్వర్ణ, మదన్కుమార్, పూర్ణ, మురళి పాల్గొన్నారు.

చంద్రబాబును వెంటనే అరెస్టు చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆదాయపన్ను చెల్లించకుండా మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను పాదయాత్రలో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న నారా లోకేష్ ను అరెస్టు చేయాలని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ అధికారులను కోరారు. గూడూరు లోఎమ్మెల్యే వరప్రసాద్ నివాసంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పన్ను చెల్లించకుండా మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీకి ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి భయంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుంగనూరు యాత్రలో అల్లర్లు సృష్టించారని, రెండు రోజుల క్రిందట ఆయన తనయుడు నారా లోకేష్ పాదయాత్రలో టిడిపి

వారి చేత దాడి చేయించారని గుర్తు చేశారు. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న నారా లోకేష్ ను అరెస్టు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బత్తిని విజయకుమార్, బొమ్మిడి శ్రీనివాసులు ,ఏ.ఎం.సి చైర్మన్ యమునమ్మ, మురళి, యారం మంజులపాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం లక్ష్యం: సర్పంచ్

ప్రజాశక్తి -రేణిగుంట: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని విప్పమానుపట్టేడు సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి తెలిపారు. శుక్రవారం రేణిగుంట మండలంలోని విప్పమానుపట్టెడు గ్రామపంచాయతీ వేమాపురం సంజీవరెడ్డి కాలనీ అంగన్‌వాడీ స్కూలులో సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి అధ్యక్షతన పౌష్టిక వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పౌష్టికాహార వారోత్సవాలకు రేణిగుంట మండలం ప్రాజెక్టు డైరెక్టర్ సిడిపిఓ కృష్ణ మంజరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ గర్భవతులకు, బాలింతలకు, చిన్న పిల్లల తల్లులకు పౌష్టికాహారం విలువలను, ప్రయోజనాలను, గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చిన్నపిల్లలకు ఇవ్వాల్సిన తల్లి పాలు ప్రాముఖ్యత పౌష్టికాహారం విలువల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు గ్రామ ప్రజలకు అందరికీ శుభాభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఎంతో ఉన్నత ఆశయాలతో ప్రవేశపెట్టారన్నారు. వచ్చే ఎన్నికలలో వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించు కుందామన్నారు. ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను ప్రతి ఒక్క మహిళలు చిన్నపిల్లలు పౌష్టికాహారం భుజించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యం వంతులుగా జీవించాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిడిపిఓ, సూపరువైజరు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలకు సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన: నేదురుమల్లి

ప్రజాశక్తి - వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలోని నేదురు మల్లి జనార్ధన్‌రెడ్డి భవనంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత యువకుల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షుడు వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి శుక్రవారం తెలిపారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో పేరు ఉన్న టీం లీస్ కంపెనీ తన తమ్ముడిదేనని ఈ కంపెనీ ద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పించారని అలాంటి కంపెనీ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా నేడు 17 కంపెనీలతో ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. ఇందులో ఆన్‌లైను ద్వారా 3వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా ప్రత్యక్షంగా 2,122 మంది హాజరయ్యారని, ఆన్‌లైనులో నమోదు చేసుకొని వారు 200 మంది హాజరయ్యారన్నారు. ఇంటర్వ్యూలో పాల్గొన్న వారికి సోమవారం వెయ్యి మందికి మొదట విడతగా ఉద్యోగాలు కల్పిస్తారని, మిగిలిన వారికి అర్హతను బట్టి ఉద్యోగలు వస్తాయన్నారు. ఈ జాబ్ మేళాకు ఉన్న తన టీం ఎంతో కృషి చేసి ఎలాంటి సంఘటనలు జరగకుండా సజావుగా జరిగేందుకు చర్యలు చేపట్టారని అభినందనలు తెలిపారు. ఈ జాబ్ మేళాకు సకాలంలో రాక పోయిన వారికి తమ కార్యాలయానికి ఎప్పుడు వచ్చినా వారికి ఉద్యోగం కల్పిస్మాన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమాచార విభాగం కన్వీనర్ నెమలిపూడి సురేష్ రెడ్డి, తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులుచిట్టేటి హరికృష్ణ, మాజీ సొసైటీ ప్రసిడెంట్ కల్తీరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు ప్రముఖ న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, సదానంద రెడ్డి, దశయ్య పాల్గొన్నారు.

ప్రమాద బీమా పరిహారం చెక్కు అందజేత

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : తపాలా శాఖలో ప్రమాద బీమాను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని గూడూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌విపి కె కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ శనగల వెంకటరావు టాటా యాక్సిడెం ట్ పాలసీ తీసుకున్నారు. జులైలో రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స తీసుకుంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో చికిత్స నిమిత్తం ఖర్చు పెట్టిన రూ. 45,455 చెక్కు రూపంలో అందించా మన్నారు.

అతి తక్కువ మొత్తం ప్రీమియం రూ.399 చెల్లించి రూ. 10 లక్షల యాక్సిడెంట్ కవరేజ్ తో పాటు రూ. 69 వేలు వరకు హాస్పిటల్ ఖర్చులకు కవరేజ్ పొందవచ్చున్నారు. ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ బ్యాంకు సీనియర్ మేనేజర్ శరత్ కుమార్, మేనేజర్ వేణు అసిస్టెంట్ మేనేజర్ గురు భవన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ బి మణి గండన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అలోక్, తపాలా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక పురపాలక సంఘం పరిధిలోని పిల్లారిపట్టులో వెలిసిన కృష్ణుని ఆలయంలో. గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నగరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గాలిభాను ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు ప్రత్యేక ఆహ్వానం పలికి పూల మాలవేసి ఘనంగా సన్మానం చేశారు. ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంకటముని, పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్న నాయుడు, చిత్తూరు పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ఎ ఆనంద్, పిల్లారిపట్టు గ్రామ పెద్దలు ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా అంగన్‌వాడీ వారోత్సవాలు

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : వెంకటగిరి ఐసీడియస్ ప్రాజెక్ట్ పరిధిలోని వెంకటగిరి మండలం చెవిరెడ్డిపల్లి–2, పాలకొండ సత్రం, మొక్కలపాడు, అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ మాసోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ షంషాబాద్ బేగం గర్భవతులు, బాలింతలు, తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలతో వంటకాలు చేసుకొని తినాలని, అనిమియా నుండి బయటపడి ఆరోగ్యం గా ఉండాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అని హితవు పలికారు. సూపరు వైజర్స్ కృష్ణవేణి, కల్పలత మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో పోషకాలు ఎక్కువగా లభించే పదార్థాలను, వాటి వల్ల లాభాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రామ, కుసుమ, గౌరీ రేవతి, ఆదిలక్ష్మి, గీత పోషకాహార వంటకాలను ప్రదర్శించారు.

పచ్చిరొట్ట పంటల సాగు రైతుకు లాభం

ప్రజాశక్తి - బాలాయపల్లి : పచ్చిరొట్ట పంటల సాగు వల్ల పంటలు ఏపుగా పెరిగి పంట దిగుబడి పెరగడంతో రైతుకు లాభమని వెంకటగిరి సబ్ డివిజన్ ఏ డి ఏ ఎం నాగార్జునసాగర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలం లోని కోటంబేడు గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో 'ఆత్మ' వారి సౌజన్యంతో రైతులకు రబి సీజన్‌లో వరిలో రకాల ఎంపికను, నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్య రక్షణ పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన పచ్చిరొట్ట పంటల సాగువలన కలిగే ప్రయోజనాలు తెలిపారు. అనంతరం కేవీకే పెరియవరం హార్టికల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ తిరుపాలు నిమ్మ, అరటి, మామిడి పంటలలో యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. పశు వైద్యాధికారి డాక్టర్ మహిత మాట్లా డుతూ పశువుల ఇన్స్యూరెన్స్, వాక్సినేషన్ వివిధ పథకాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటంబేడు సర్పంచ్ మస్తానమ్మ, ఎంపీటీసీ సురేంద్ర రెడ్డి, బైరవరం పి ఎసిస్ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, మండల వ్యవసాయ అధికారిపి. శిరీష, ఏఈవో సుధాకర్, సుధీర్, విఏఏ వినోద్, సలీమ్, లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

నారాయణ మూర్తిని
కలిసిన సాయి ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి -కోట : వైసిపి రాష్ట్ర కేంద్ర కార్యాలయం తాడేపల్లి లో నవరత్నాలు ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, వైసిపి అధికారిక ప్రతినిధి, వైసిపి ఫిర్యాదుల విభాగం చైర్మన్ ఎఎన్ నారాయ ణ మూర్తిని గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి యువజన విభా గం అధ్యక్షుడు చిల్లకూ రు సాయి ప్రసాద్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గూడూరు నియోజ కవర్గంలోని యువజన విభాగానికి సంబంధించిన పలు విషయాలు, పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు ఆయనకు వివరించారు.

IN THE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE AT TIRUPATI
I.A.NO. 136 / 2022, O.S. No. 23 / 2022
BETWEEN:-
Kamisetty Pullaiah Setty .... Petitioner/Plaintiff
And:-
Manchikalapati Seetharam Singh
.....Respondent / Defendant
Notice to Respondent/Defendant
To, Manchikalapati Seetharam Singh,
S/o Late M. Narayana Singh,
Flot No. 102, Rushitha Residency,
Khadi Colony, Tirupati Urban & District.
Please take notice the petitioner/plaintiff filed the above I.A. and suit against you for grant permanent injunction and pass a decree and judgment in favour of the petitioner /plaintiff for agreement of sale of suit schedule property and the matter is posted for your appearance before the above said Hon'ble Court on 25-09-2023 at 10.30 A.M either in person or through your council. In the event of your failure to appear before the Hon'ble court on that date, the matter will be decided in your absence as ex-Parte.
Hearing Date : 25-09-2023
Time : 10.30 AM.
(By order of the Court)
B. Pushparaju, B.A., B.L.,
Advocate for Petitioner/Plaintiff
CELL : 7075936555

300 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం

ప్రజాశక్తి -రామచంద్రపురం: నాటు సారా ఊటను తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండ లం, అనుపల్లి పంచాయతీ ఉప్పలి వంక అటవీ ప్రాంతం లో ఆర్ సి పురం పోలీసులు శుక్రవారం ధ్వంసం చేశారు. చంద్రగిరి సీఐ, రాజశేఖర్, ఎస్ఐ గిరిబాబు లకు అందిన రహస్య సమాచారం మేరకు ఆర్‌సి పురం స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మదన్ మోహన్ ముజీబ్ రెహ్మాన్, కానిస్టేబుల్ ధనంజయలు నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు, స్థావరాల వద్ద నాటు సారా తయారీదారులు ఎవరూ లేకపోవడంతో రెండు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నిల్వ చేసిన 300 లీటర్ల నాటు సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. నాటు సారా తయారీకి ఉపయోగించే మట్టి కుండను, మట్టి పొయ్యిలను ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు. నాటు సారా తయారీ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

వైసీపీలోకి వలసల జోరు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : పట్టణంలోని పలు వార్డులకు చెందిన సుమారు 50 మంది టీడీపీ యువకులు శుక్రవారం వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరంతా నంద మెడికల్స్ అధినేత నంద ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో వైసీపీలోచేరారు. సీఎం జగన్ చేపడుతున్న ప్రజా రంజక పాలన మెచ్చి నేడు టీడీపీ యువత స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైసీపీలో చేరిన వారిలో గిరి, మోహన్, పురుషోత్తం, భాను, రమేష్, బాలారెడ్డి, సాయికిరణ్, రామ్మోహన్, చందు, హరికృష్ణ , దత్తు తదితరులు ఉన్నారు.

వీఆర్ఏ భాస్కర్‌కు పలువురి నివాళి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణ రెవెన్యూ శాఖ వీఆర్ఏ ఆనంగి భాస్కర్ గుండె పోటుతో మృతి చెందాడు. ఆయన రెండు రోజుల క్రితం గుండె పోటు అని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన మృతికి రెవెన్యూ శాఖ తహశీల్దారు, వారి సిబ్బందితో కలిసి భాస్కర్ మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన పుత్తూరు పట్టణంలో ప్రజలకు అనేక సేవలు అందించారని వీఆర్ఏల మండల నాయకుడుగా పని చేశారని తెలిపారు. ఆయన లేకపోవడం తీరని లోటని వీఆర్‌వోలు పేర్కొన్నారు. ఆయనకు పలువురు వీఆర్‌వోలు నివాళులు అర్పించారు.

ఆలయ భద్రతపై ఆక్టోపస్ కమాండోస్ సమీక్ష

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయ భద్రతపై శుక్రవారం ఆక్టోపస్ కమాండోస్ సమీక్ష నిర్వహించారు. ఆక్టోపస్ అదనపు ఎస్పీ, కె. రామచంద్ర మూర్తి, డీఎస్పీ ఎం.చిన్న కొండయ్యలు ఆలయ భద్రతపై సమీక్ష నిర్వహించి ఉన్న ఫళంగా ఉగ్రవాదులు దాడి చేస్తే ఎలా ఎదుర్కోవాలో భద్రతా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆలయంలో ప్రస్తుతం ఉన్న భద్రతను మరింత పెంచాల్సి ఉందని, ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని పేర్కొన్నారు. ఈ సమీక్షలో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు శ్రీనివాసు లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1st ADDL JUNIOR CIVIL JUDGE : TIRUPATI
I.A.NO. 1108 / 2022,
O.S. No. 1034 / 2021
Smt B. Devaki W/o Bheemavaram
.... Petitioner/Plaintiff
Vs
Muddireddigari Suseelamma and others
.....Respondents / Defendants
Notice to the Proposed Respondents No 7&8
Yallamraju Kishore Kumar,
S/o Y. Ravindra Raju,
M. Sravanthi, W/o Y. Kishore Kumar,
Proposed Respondents 7 and 8 are residing at D.No. 102, Kavari Block,
Srihari Nilayam, V.V. Nagar, Tiruchanur,
Tirupati Rural Mandal.
The plaintiff filed suit against the defendants for partion the shedule properties the petitioner filed the above petition to bring the praposed parties - Defendants as you No. 7 and 8 and case is posted to 16-10-2023 for your appearance. You shall appear on 16-10-2023 at 10.30 AM in person or through advocate if you failed to do so the case will be decided in your absence.
K. Subramanyam Raju, B.A., B.L.,
K. Jayachandra Raju,
Paritala Shyam Kumar
Advocates for Plaintiff.